


# సాయినాధ స్తవనమంజరి




లిపి పరివర్తన, భావార్థము

పెండ్యాల శ్రీనివాస్

చిల్లర కృష్ణమూర్తి

డా॥ ఓరుగంటి ప్రసాద్





డా॥ ఒరుగంటి ప్రసాద్

శ్రీమతి అనంతలక్ష్మీ సత్యవతి గార్ల

సౌజన్యంతో

# సాయినాధ స్తవనమంజరి



లిపి పరివర్తన, భావార్ధము

సాయిసేవలో...








చిల్లర కృష్ణమూర్తి
ఫోన్: 9840184204

పెండ్యాల శ్రీనివాస్
ఫోన్: 9444408264

డా॥ ఓరుగంటి ప్రసాద్
ఫోన్: 80192 62315

**సాయినాథ స్తవనమంజరి**
**మరాఠీ మూలం : గణపతి రావు దత్తాత్రేయ సహస్రబుద్దే దాసగణు**

**లిపి పరివర్తన :-**
**చిల్లర కృష్ణమూర్తి**
**పెంద్యాల శ్రీనివాస్**
**డా॥ ఓరుగంటి ప్రసాద్**

ప్రథమ ముద్రణ :-
మార్గశిరమాసం-2022

**ప్రకాశకులు :-**
**శ్రీ శిరిడి సాయిబాబా మందిరము**
రోడ్ నెం :- 4, లక్ష్మీనగర్ కాలనీ
సైదాబాద్, హైదరాబాద్
Cell : 8019262315 www.sairammandir.com

**మూల్యము :** అమూల్యము

**ప్రచురణ :-**
**ఓరుగంటి ప్రసాద్**
శ్రీ సాయిబాబా మందిరము
రోడ్ నెం: 4, లక్ష్మీ నగర్ కాలనీ
సైదాబాద్, హైదరాబాద్.
Cell : 8019262315 www.sairammandir.com

ముద్రణ : **ఆదిత్య బైండింగ్ వర్క్సు,** కాకినాడ. ఫోన్ : 9848077634
పుస్తకాకృతి : **దేవిశ్రీ గ్రాఫిక్స్,** కొవ్వూరు. చరవాణి : 6281133628



## ముందుమాట

దాసగణు అను గణపతి రావు దత్తాత్రేయ సహస్రబుద్ధే, సాయి ప్రేమ అనే ఆత్మానంద సాగరాన్ని అందరి యెడల వ్యాపింప చేయుటకు దోహదము చేసినవారిలో అగ్రగణ్యుడు. దాసగణు మహారాష్ట్ర పలు ప్రదేశములలో సాయిబాబా గురించి విరివిగా తన హరికథల ద్వారా ప్రచారము చేసిన వ్యక్తి.

శ్రీ సాయి లీల, మహాత్మ్యములను తరచు తన హరికథలలో మనోహరముగా శ్రోతల మనస్సుకు హత్తుకునేలా వర్ణించి, ఎందరినో సాయి దర్శన, అనుగ్రహానికి పాత్రులుగా జేసి, వారికి సూత్రధారిగా నిలిచిన వారు దాసగణు అంటే అతిశయోక్తి కాదేమో!

దాసగణు 06-01-1868న అహ్మద్‌నగర్ అకోల్నర్ గ్రామంలో జన్మించి తన 94వ ఏట 25-11-1962 (కార్తీక బహుళ త్రయోదశి) నాడు తన ప్రియ ఇష్ట ఉపాసన దైవమైన శ్రీ పాండురంగనిలో ఐక్యము చెందారు. ఈ దినము యొక్క ప్రత్యేక విశిష్టత శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ అళందిలో తన 21వ ఏట సజీవ సమాధి నొందిన పుణ్యతిథి (1197-1218). దాసగణు శివభక్తుడు. కాలగమనంలో శ్రీ పాండురంగనికి అకుంఠిత భక్తుడై సర్వదేవతా స్వరూపమైన శ్రీ సాయికి అంకిత భక్తుడయ్యెను. దాసగణు పోలీసు కానిస్టేబుల్‌గా ఉద్యోగము చేయడము, శ్రీ సాయి అతనిని ఉద్యోగ విరమణ చేయించిన లీల మనకు విదితమే.

**'సాయినాథ స్తవనమంజరి'** శ్రీ సాయి మహాసమాధికి 36 రోజుల ముందు వ్రాయబడినది. 09-09-1918 సోమవారం ఈ రచన పూర్తి అయినది. ద్వారకామాయిలో 12-09-1918 శ్రీ సాయి సమక్షంలో దాసగణు గానము ద్వారా అంకితము చేయబడినది.

తన్మయత్వముతో శ్రవణం చేసిన శ్రీసాయి తన ఆమోదము తెలిపే విధముగా దీనిని నిత్య పారాయణ చేసిన వారి సర్వారిష్టాలు తొలగి, సుఖశాంతులతో, భోగ-భాగ్యాలతో వర్ధిల్లుతారు అని తన పూర్ణ అనుగ్రహాన్ని ఆశీర్వాద రూపముగా వ్యక్తము చేశారు శ్రీ సాయి ఈ అమృత వాక్కులు విన్న వారిలో సగుణ మేరు నాయక్ ఒకరు.

అందువలన సాయినాథ స్తవన మంజరి మహామహిమాన్వితమైన స్తోత్ర గ్రంథము. ఈ స్తోత్ర పారాయణ ప్రాముఖ్యము, ప్రాచుర్యము తెలిపే విధముగా శిరిడి సమాధి మందిరములో ప్రతి ఉదయం కాకడ ఆరతి, అభిషేకం అయిన తరువాత స్తవన మంజరి పారాయణ జరగటం సాయి భక్తులకు సుపరిచితమైన విషయమే గదా!

శ్రీ సాయినాధుని ఆశీర్వాదము పొందిన స్తవన మంజరి భక్తులు పారాయణ చేసిన చింతామణి కల్పవృక్షము కన్నా మిన్నయైన శ్రీ సాయి, వారి ఉత్తమ కోరికలను తీర్చి ఎల్లప్పుడు తోడునీడగా వుండెదరుగాక!

**చిల్లర కృష్ణమూర్తి**
**పెండ్యాల శ్రీనివాస్**
**డా॥ ఓరుగంటి ప్రసాద్**

--0--



శ్రీగణేశాయనమః

## విషయసూచిక

**1. అంజలి : 1-4 స్తవములు** పుట. **7**
విఘ్నేశ్వరుడు, సరస్వతి, జగదంబలకు
ప్రథమంగా నీరాజనాలు అర్పించటము.

**2. దేవతా స్తుతి : 5-17 స్తవములు** పుట. **8**
విఠల్, శంకరుడు, దత్తాత్రేయుడు, శ్రీ సాయి వీరి గుణగణాలను
కీర్తిస్తూ, ఈ స్తోత్ర రచనకు అభయం వేడుకొనుట

**3. ఆత్మ - జీవులు : 18-43 స్తవములు** పుట. **11**
పవిత్ర నదీ గర్భం నుండి నీరు నిరంతరంగా
ప్రవహిస్తూ తీరాలను పవిత్రం చేస్తూ చైతన్యం
నింపుతుంది.శ్రీ సాయి శుద్ధ చైతన్యమే సర్వవ్యాప్తమై యుందని
జ్ఞానోదయం కలిగిస్తుంది అని దాసగణు కీర్తిస్తున్నారు.

**4. గోదావరి తీరంలో సత్పురుషులు : 44-48 స్తవములు** పుట. **17**
ఏఏ సద్గురువులు గోదావరి తీరంలో ఉద్భవించారో చెబుతూ,
వారిలో శ్రీ సాయి విశిష్టుడు అన్న సత్యాన్ని ఎఱుక పరుస్తున్నారు.

**5. శరణాగతి. : 49-59 స్తవములు** పుట. **19**
దోష, పాప, దుష్కర్మలతో నిండియున్న భక్తులను ఏ విధముగా
శ్రీ సాయి కరుణించి అనుగ్రహించాలని ప్రార్థన

**6. విశిష్టావతారుడు శ్రీ సాయి : 60-73 స్తవములు** పుట. **21**
సత్పురుషులలో శ్రీ సాయి మహోన్నతుడైన వారని,
వారి మతం, పరబ్రహ్మ స్థితి, వారి ఊహకందని
అతీత స్థితి గురించి వివరణ

**7. ప్రశంస : 74-82 స్తవములు** పుట. **25**
సత్పురుషుల ద్వేషరహితమైన కృప గురించి విస్తారంగా చర్చించారు.

**8. పాప ప్రక్షాళన : 83-88 స్తవములు** పుట. **27**
శ్రీ సాయి ఒక్కరే భక్తుల పాప మాలిన్యాలని క్షాళన
చేయగల సమర్థులు అని స్పష్టీకరణ.

**9. సమాశ్రయము : 89–97 స్తవములు** పుట. **29**
భక్తుల తాపత్రయములను శ్రీ సాయి యొక్క'సత్ కృప తీర్చగలదని నమ్మకాన్ని వ్యక్తీకరిస్తున్నారు.

**10. యోగేశ్వరుడు : 98–100 స్తవములు** పుట. **31**
నీటితో దీపాలు వెలిగించడము, ఎత్తైన చెక్క బల్లపై శయనించడం, శ్రీ సాయి యొక్క అద్భుత శక్తివంతమైన యోగ ప్రక్రియలను కీర్తిస్తూ శ్రీ సాయి యోగీశ్వరుడు అని చాటి చెప్పడం.

**11. ఆశ్రితవత్సలుడు: 101–104 స్తవములు** పుట. **32**
శ్రీ సాయిని ఆశ్రయించిన వారికి ఎటు అభయమొసగాలో చెప్పిన రీతి.

**12. శ్రీ సాయినాథ పూజ: 105–123 స్తవములు** పుట. **33**
భక్తులు పరిపరి విధాల సమర్పించే పూజలను స్వీకరించమని శ్రీ సాయికి అభ్యర్థన.

**13. ప్రార్థనాష్టకము : 124–131 స్తవములు** పుట. **37**
శ్రీ సాయి పరబ్రహ్మ స్థితిని కీర్తిస్తూ, ఆశ్రయించిన భక్తులను రక్షించమని ప్రార్థన.

**14. శరణాగతి ప్రార్థన : స్తవం 132** పుట. **39**
శరణాగత భక్తుల పాపతాప దైన్యములను సాష్టాంగ నమస్కార స్వీకరణతో నివారించమని వేడుకోలు.

**15. పునః స్తోత్రం: 133–145 స్తవములు** పుట. **40**
శ్రీ సాయి పద కమలాలను ఆశ్రయించిన వారికి ఐహిక పారమార్థిక ఔన్నత్యాలకు శ్రీ సాయియే ఆధారము, అండ అని వక్కాణించడము.

**16. ఫలశ్రుతి: 146–157 స్తవములు** పుట. **43**
స్తవన మంజరి స్తోత్ర పారాయణ విశేష ఫలితాలను విశదీకరించడము.

**17. స్తోత్ర రచన : 158–161 స్తవములు** పుట. **46**
స్తవన మంజరి రచన గురించి వివరణ.

**18. దాసగణు విజ్ఞప్తి : 162 మరియు 163 స్తవములు** పుట. **47**





## అంజలి

**1.** **హే సర్వాధారా మయూరేశ్వరా**
**సర్వసాక్షి గౌరీ కుమారా**
**హే అంచిత్యా లంబోదరా**
**పాహి మాం శ్రీ గణపతే**

అష్ట వినాయకులలో ఒకరైన మయూరేశ్వర, ఊహలకందని పార్వతీపుత్రా, జగదాధారుడువైన నీకు వందనము.

**2.** **తూ సకల్ గణాంచ ఆది ఈశ్**
**మ్హణూని మ్హనతీ గణేశ్**
**తూ సంమత్ సర్వశాస్త్రంస్**
**మంగళరూపా బాలచంద్రా**

సకల గణాలకు అధిపతివైన నిన్ను గణేశుడి గా సర్వ శాస్త్రాలు కీర్తిస్తున్నాయి.

**3.** **హేశారదే వాగ్విలాసినీ**
**తూ శబ్దసృష్టీచీ స్వామినీ**
**తుఝ్యె అస్థిత్వ మ్హణూని**
**వ్యవహార్ చాలతీ జగతాచే**

ఓ సరస్వతీ! వాగ్విలాసినీ! శబ్దసృష్టి, జగత్తు వ్యవహారాలు నీ అస్తిత్వం వల్లనే జరుగుతున్నాయి.

**4.** **తూ గ్రంథకారాచీ దేవతా**
**తూ భూషణ్ దేశాచే సర్వదా**
**తుఝీ అవగ్యాత్ అగాథ్ సత్తా**
**నమో తుజసీ జగదంబే**

గ్రంథకర్తలకు పూజ్య దైవము. ఈ జగత్తుకు అనంత మహాశక్తిని అలంకార భూషణము అయిన జగన్మాత నీకు వందనములు.

## దేవతా స్తుతి

5. హే పూర్ణ బ్రహ్మ సంత ప్రియా
హే సగుణరూపా పండరిరాయా
కృపార్ణవా పరమ సదయా
పాండురంగా నరహరే

పరబ్రహ్మమైన ఓ పండరినాథా నీవు సాధుజన ప్రియుడవు. కరుణ మూర్తివి. సగుణ స్వరూపుడైన నరహరే సదా నన్ను రక్షించు.

6. తూ అవఘ్యాంచా సూత్రధార్
తురీఝి వ్యాప్తీ జగభర్
అవఘీ శాస్త్రే విచార్
కరితీ తుఝ్యా స్వరూపాచా

నీవే ఈ జగత్తును నడిపించు జగన్నాటక సూత్రధారివి. నిన్ను సర్వ శాస్త్రాలు కీర్తిస్తున్నాయి.

7. పుస్తకజ్ఞానీ జే జే కోణీ
త్యా తూ న గవససీ  చక్రపాణీ
త్యా అవఘ్యా మూర్ఖానీ
శబ్ద్ వాద్ కరవా

పుస్తక జ్ఞానులు నిన్ను అవగాహన చేసుకోలేకున్నారు. ఓ! చక్రపాణీ, మూర్ఖ పండితులు భాషా పాండిత్యంతో వాదవివాదాలకు పరిమితమైనారు.

8. తులా జాణతీ ఏక్ సంత్
బాకీచే హోతీ కుంఠిత
తులా మాఝూ దండవత
ఆదరే హా అష్టాంగీ

సాదు సత్పురుషులు మాత్రమే నిన్ను తెలుసుకోగలుగుతారు. మిగతా వారికి అసాధ్యం. ఆదరంగా నా దండ ప్రమాణాలు స్వీకరించు.





9. హే పంచవక్త్రా శంకరా
హే నరరుండ మాలాధరా
హే నీలకంఠా దిగంబరా
ఓంకార రుపా పశుపతే

ఓ పంచ వదన శంకరా, కపాల మాలధారీ ఈ జగత్తునే వస్త్రముగా ధరించిన ఓ నీలకంఠా! ఓంకార స్వరూపుడైన పశుపతి నీకు నమస్కారము.

10. తుఝే నామ జ్యాచే ఓఠీ
త్యాచే దైన్య జాయ ఉఠాఉఠీ
ఐసా ఆహే ధూర్జటీ
మహిమా తుఝా నా వాచా

ఓ శివా! శక్తివంతమైన నీ నామస్మరణ నిరంతరం చేసిన వారి దైన్యం వెంటనే తొలగిపోతుంది.

11. తుఝ్యా చరణా వందూన
మీ హే స్తోత్ర కరితో లేఖన
రాసే కరావే సాహ్య పూర్ణ
తూ సర్వదా నీలకంఠా

నీ పవిత్ర చరణాలకు వందనం చేసి ఈ స్తవనమంజరి స్తోత్రాన్ని వ్రాయ సాహసించాను. నా ఈ ప్రయత్నంలో సంపూర్ణంగా సహాయమందించుము.

12. ఆతా వందు అత్రిసుతా
ఇందిరా కులదైవతా
శ్రీ తుకారామాది సకల సంతా
తేవీ అవఘ్యా భావి కాంసీ

అత్రిసుతునకు (దత్తాత్రేయనకు) నా కుల దేవతయైన లక్ష్మీదేవికి, శ్రీ తుకారాం, ఇతర సత్పురుషులకు మరియు భక్తులకు నా వందనములు.

13. జయ జయాజీ సాయా నాథా
పతితపావనా కృపావంతా
తుర్ఝ్యా పదీ లేవితో మాథా
ఆతా అభయ అసూ దే

జయ జయ సాయినాథ పతితపావనా! కృపామయా! నీ పాద పద్మాల పై శిరస్సు నుంచిన నాకు అభయమొసంగి, నన్ను రక్షించు.

14. తూ పరబ్రహ్మ సౌఖ్యదామా
తూచి విష్ణు నరోత్తమా
అర్ధాంగీ తీ జ్యాచీ ఉమా
తూ కామారి తూచ కీ

మీరు పూర్ణబ్రహ్మ! సర్వోత్తముడైన సుఖశాంతులకు మీరు నిలయము. మీరు చూడగా మహావిష్ణువు, మదనాంతకుడైన ఉమాపతి మీరే.

15. తూ నరదేహధారీ పరమేశ్వరా
తూ జ్ఞాననభీచా దినకర
తూ దయాచా సాగర
భవరోగ ఔషదీ తూ

నీవు మానవ శరీరాన్ని ధరించిన పరమేశ్వరుడవు. నీవే దినకరుడవు! దయా సాగరుడైన నీవు భవరోగాలన్నిటికి ఔషధము.

16. తూ హీనదీనా చింతామణి
తూ తవ్ భక్తా స్వర్ధునీ
తూ బుడితియాంనా భవ్యతరణీ
తూ భీతాంసీ ఆశ్రయ

నీవు హీన దీనుల పాలిట చింతామణివి. భక్తజనులను పునీతులను చేసే పావన గంగవు. తల్లివి, భవమును దాటించు నావ. భయార్తులకు ఆశ్రయము నీవే.





17. జగాచే ఆద్య కారణ
జే కా విమలచైతన్య
తే తుమ్హీచ ఆహా దయాఘన
విశ్వ హా విలాస తుమచాచి

ఈ జగత్తుకు మూలకారకుడవు. శుద్ధ చైతన్య స్వరూపుడవు. కరుణా సాగరుడవు. ఈ జగత్తు నీ లీలలకి వాసము.

## ఆత్మ - జీవులు

18. ఆపణ జన్మ రహిత
మృత్యు హీనా ఆపణా వ్రత
తేచ అఖేర్ కళూన యేత
పూర్ణ విచారే శోధితా

నీవు జన్మరహితుడవు. నీకు మరణము లేదు. చక్కగ, సంపూర్ణముగా విచారించి శోధించిన ఈ సత్యము తెలియును.

19. జన్మ ఆణి మరణ
హీ దోన్హీ అజ్ఞాన జన్య
దోహూపాసూన అలిప్త ఆపణ
ములీచ మహారాజా

జనన మరణములు అజ్ఞాన జనితములు. మహారాజా మీరు రెంటికీ అతీతులు.

20. పాణీ ఝుర్యాత ప్రగటలే
మ్హణూన కా తేథే ఉపళలే
తే పూర్వీచ హోతే పూర్ణ భరలే
ఆలే మాత్ర ఆతునీ

జలకుండము లోని నీరు అక్కడ పుట్టి పైకి వచ్చినదా! అనాదిగా భూగర్భంలో నిండి ఉండి పైకి వచ్చినదే కదా!

21. ఖాచేత ఆలే జీవన
మ్హణూని లాధలే అభిధాన
ఝారా ఐసీ తిజలాగూన
జలాభావీ ఖాచచి

పల్లపు ప్రదేశంలో నీరు చేరితే అది జలకుండము. నీరు లేకపోతే అది గుంత మాత్రమే

22. లాగలా ఆణి ఆటలా
హే ముళీ ఠావే న జలా
కాకీ జల ఖాచేలా
దేత్ నవ్హతే మహత్వ ముళీ

నీరు నిండుట యింకిపోవుట నీటికి చెందినవి కావు. ఆ లక్షణములు కుండమునకు చెందినది. నీరు గుంతకు ఏ విలువా ఇవ్వదు.

23 ఖాచేసీ మాత్ర అభిమాన
జీవనాచా పరిపూర్ణ
మ్హణున తే ఆటతా దారూణ
దైన్యావస్థాయే తిసీ

ఆ కుండము నీరు నిండుగా ఉన్నప్పుడే గర్వం. నీరు ఇంకి పోగానే కుండము స్థితి దయనీయమే!

24 నరదేహ హీ ఖాచ ఖరీ
శుద్ధ్ చైతన్య విమల వారీ
ఖాచా అనంత హోతీ జరీ
తరీ న పాలట తోయాచా

ఈ మానవ దేహమే కుండము. శుద్ధ చైతన్యమే నిర్మలమైన జలము. అనేకమైన కుండలములలో ఉన్న నీరు ఒక్కటే!





25 మ్హణూన అజన్మా ఆపణా
మీ మ్హణతసే దయాఘనా
అజ్ఞాన నగాచ్యా కందనా
కరణ్యా వ్హావే వజ్ర తుమ్హీ

దయామయులు, జనన మరణాలకు అతీతమైన మీరు, వజ్రాయుధమై నా అజ్ఞానమనే పర్వతాన్ని ఛేదించాలి

26 ఐసా ఖాచా ఆజవర
బహుత ఝాల్యా భూమీవర
హల్లీ అజూన్ హోణార
పుఢేహీ కాలావస్థేనే

కాలగమనంలో ఈ భూమి మీద అటువంటి కుండములు వెలిశాయి. ఇప్పుడు, ఇక ముందు కూడా ఉంటాయి.

27 త్యా ప్రత్యేక్ ఖాచేప్రత
నిరాళే నావరూప మిళత
జేణేకరూన్ జగతాత
ఓళఖ్ త్యాంచీ పటతసే

వీటిలో ప్రతి ఒక్క కుండమూ విశేషమైన పేరుతో పిలవబడుతున్నాయి. సృష్టి అంతము వరకు అలాగే గుర్తింపబడుతాయి

28 ఆతా చైతన్యాప్రత
మీ-తూ మ్హణణే నా ఉచిత
కా కీ జే థే న సంభవతే ద్వైత
తేచి చైతన్య నిశ్చయే

జీవులన్నిటిలో ఉండే చైతన్యానికి ద్వైతం లేదు. చైతన్యాన్ని నీవు నేను అనే పరిగణ ఉచితం కాదు.

29 ఆణి వ్యాప్తి చైతన్యాచీ
అవఘ్యా జగతాయీ సాచీ
మగ మీ – తూ యా భావనేచీ
సంగత కైశీ లాగతే

ఈ విశ్వమంతా వ్యాపించి ఉన్న చైతన్యంలో నేను నీవు అనే భావన ఎలా సంభవం

30 జల మేఘుర్భించే
ఏకపణే ఏక సాచే
అవతరణే భూవరీ హోతా త్యాచే
భేద్ హోతీ అనేక

మేఘాలన్నింటిలో నీరు ఒక్కటే. ఆ నీరు భూమిపై పడగానే అనేక రూపాలు పొందుతాయి.

31 జే గోదేచ్యా పాత్రాత
తే గోదా మ్హణూన వాహిలే జాత
జే పడే కూపాత
తైసీ న త్యాచీ యోగ్యతా

గోదావరి నది గర్భంలో చేరిన నీరు పవిత్ర గోదావరిగా పూజింపబడుతున్నది. బావులు, కుండములలో జేరిన నీటికి అంతటి విలువ ఉండదు.

32 సంతరూప గోదావరీ
తేథీ ల తుమ్హీ ఆహా వారీ
ఆమ్హీథిల్లర కూప సరోవరీ
మ్హణూని భేద్ తుమ్హా ఆమ్హా

గోదావరి సత్పురుషుల వలె పవిత్రం. మీరు అందులోని నీరు. మేము బావులు, చెరువులు, గుంటలలో ఉన్న నీరు వంటి వారము. ఇదే మన తారతమ్యము.





33 అమ్హా! హ్యావయా కృతార్థ
ఆలే పాహిజే తుమ్హాప్రత
శరణ్ సర్వతా జోడూన హాత
కా కీ పవిత్రతా తుమ్హా ఠాయి

మీరు పవిత్రమూర్తులు. మా జీవితం సార్థకత చేసుకోవటానికి, చేతులు జోడించి మీకు శరణాగతుమైన మమ్ము ఎల్లవేళలా కాపాడాలి.

34 పాత్రాముళే పవిత్రతా
ఆలీ గోదా – జలాసీ సర్వదా
సుసత్యా జలాత పాహతా
తే ఏకపణే ఏకచి

గోదావరి జలానికి పాత్రను బట్టి పవిత్రత వచ్చింది. నీరు వేరే ఎక్కడి అయినా ఒకటే. లేకపోతే అన్ని జలాలు ఒక్కటే.

35 పాత్ర గోదావరీ చే
జే కా ఠరలే పవిత్ర సాచే
తే ఠరణ్యాత భూమీచే
గుణదోష ఝూలే సాహ్య పహా

గోదావరి నదీ గర్భం గల భూభాగానికే పవిత్రత కలుగును. ఆ నదీ గర్భానికే ఆ ప్రవాహ నీటి గుణదోషములు నిర్ణయించే హక్కు ఉంది.

36 మేఘ గర్భీచ్యా ఉదకాలా
జో భూమిభాగ్ నా బదలవీ భలా
త్యాచ భూమీచ్యా భాగలా
గోదా మ్హణాలే శాస్త్రవేత్తే

మేఘ గర్భంలో నీరు ఏ భూభాగంలో పడితే మార్పు చెందదో ఆ భూభాగమునే పండితులు ‘గోదావరి’ అని పిలుస్తారు.

37 ఇతరత్ర జల్ ఫడలే
త్యానే పదగూణా స్వీకారలే
రోగీ కడూ ఖారట ఝాలే
మూళచే గోడ అసూనీ

ఇతర ప్రదేశాలలో పడిన నీరు తన సహజ తీయదనాన్ని కోల్పోయి ఆయా ప్రదేశముల గుణములగు ఉప్పు, వగరు వల్ల కలుషితమవుతుంది.

38. తైసే గురువరా ఆహే యేథ
షడ్రిపూంచీ నా ఘాణ జేథ
త్యా పవిత్ర పిండా ప్రత
సంత అభిధాన శోభతసే

ఓ సద్గురు! కామక్రోధాది అరిషడ్ వికారాలు లేని మీకు సత్పురుషులు అనే నామం శోభిస్తుంది.

39 మ్హణూన సంత తీ గోదావరీ
మీ మ్హణతో సాజిరీ
అవఘ్యా జీవాత ఆహే ఖరీ
ఆపులీ శ్రేష్ఠ యోగ్యతా

సకల జీవులలోను శ్రేష్ఠమైన మీరు పవిత్ర గోదావరి వంటి వారు.

40 జగదారంభా పాసూన
గోదా ఆహేచ నిర్మాణ
తోయహీ భరలే పరిపూర్ణ
తుటీ నా ఝాలీ ఆజవరీ

జగత్తు ఆరంభమైనప్పటి నుండి గోదావరి ఏ లోటు లేకుండా పరిపూర్ణంగా ప్రవహిస్తూ ఉన్నది.





41 పహా జేవ్హా రావణారీ
లియేతా ఝులా గోదాతీరీ
త్యా వేళచే తేథీల వారీ
టీకే కోఠూన ఆజవరీ

శ్రీ రాముడు త్రేతాయుగములో గోదావరిని దర్శించినప్పటి నీరు ఇప్పటి వరకు వుంటుందా?

42 పాత్ర మాత్ర తేచ ఉరలే
జలసాగరా మిళాలే
పావిత్ర్య కాయమ రాహిలే
జల పాత్రాంచే ఆజవరీ

ఆనాటి నదీగర్భం మాత్రమే అలాగే ఉంది. ఆ నీరు సాగరంలో కలిసి పోయింది. ఆ నదీ నీటి స్థల పవిత్రత నేటికీ స్థిరంగా ఉంది

43 ప్రత్యేక సంవత్సరీ
జునే జాఊనీ నవే వారీ
యేత పాత్రాభీతరీ
తోచ న్యాయ తుమ్హా ఠాయా

ప్రతి సంవత్సరం నదిలోని పాతనీరు పోయి క్రొత్తనీరు వస్తూనే ఉంటుంది. మీ పట్ల కూడా ఇదే న్యాయం వర్తిస్తుంది.

## గోదావరి తీరంలో సత్పురుషులు

44 శతక తేచ సంవత్సర
త్యా శతకాతీల సాధువర
హేచ జల సాచార్
నానా విభూతీ హ్యా లాటా

వందసంవత్సరములు ఒక శతాబ్దమైనట్లు, సత్పురుషులు సాధుజనుల కన్నా నూరు రెట్లు తేజోవంతులు. వీరు ఆ నీటిలో ఉన్న అలలవంటివారు.

45 యా సంత రూప గోదేసీ
ప్రథమ సంవత్సరాసీ
పూర్ ఆలా నిశ్చయేసీ
సనత్సనక సనంద నాచా

ఈ పవిత్ర గోదావరిలో మొట్టమొదటి ప్రవాహ రూపంలో వచ్చిన సత్పురుషులు సనత సనక సనందనాదులు ఇది నిస్సంశయము.

46 మగూన నారద తుంబుర
ధృవ ప్రహ్లాద బలి నృపవర
శబరీ అంగద వాయుకుమార
విదూర గోప గోపికా

ఆ తర్వాత నారదుడు, తుంబురుడు, ప్రహ్లాదుడు, బలి, శబరి, అంగదుడు, వాయు కుమారుడు, విధురుడు గోప గోపికలు మొదలైనవారు ఉద్భవించారు

47 ఐసే బహుత ఆజవరీ
ప్రత్యేక శతకా మా ఝురీ
పూర ఆలే వరచ్యావరీ
తే వర్ణణ్యా అశక్య మీ

ప్రతి శతాబ్దములోను నేటి వరకు వచ్చిన ఎన్నో వరద ప్రవాహాలాంటి సత్పురుషులు పరంపరలను వివరించే శక్తి నాకు లేదు.

48 యా సాంప్రతచ్యా శతకాత
సంతరూప గోదే ప్రత
ఆపణ పూర ఆలాత
సాయినాథా నిశ్చయే

ఓ సాయినాథా! అదే ఒరవడిలో ఈ శతాబ్దంలో గోదావరి సమీపమున నీవు ఒక ఉప్పెనలా వచ్చావు. ఇది నిశ్చయము.





## శరణాగతి

49 మ్హణూన్ తమచ్యా దివ్య చరణా
మీ కరితో వందనా మహరాజ
మాఝ్యా దుర్గుణా
పాహూ నకా కిమపీహీ

అందుకే ఓ సాయినాథా నీ దివ్య చరణ పద్మములను నేను ఆశ్రయించాను. నా దుర్గుణాలను పరిగణించక నన్ను దయతో తో కాపాడు!

50 మీ హీన దీన అజ్ఞానీ
పాతక్యాంచా శిఖామణీ
యుక్త అవఘ్యా కులక్షణాంనీ
పరీ అవ్హేరే కరూనకా

ఓ సాయి! నేను హీనుడను, అజ్ఞానిని, పాపాగ్రేసరుడను. ఇలా చెడు గుణములు కలవాణ్ణి. అయితే నన్ను ఉపేక్షించకు!

51 లోహా అంగీచే దోష
మనా న ఆణీ పరీస
గావీచ్యా లేండ్యా ఓం హోళాస
గోదా నా లావీ పరతపూని

గ్రామ గ్రామాలలోని మురికి కాలువల నీటిని గోదావరీ తిరస్కరించలేదు. ఇనుములోనిదోషాలను పరుశవేది పట్టించుకోదు. నీవు పరశవేది.నేను ఇనుమును.

52 మాఝ్యామధీల అవఘీ ఘాణ
ఆపుల్యా కృపా కటాక్షే కరూన
కరా కరా వేగే హరణ
హీచ వినంతీ దాసాచీ

నాలో ఎన్నో కల్మషాలు ఉన్నాయి. నీ కరుణ కటాక్ష వీక్షణములతో వాటిని వెంటనే సమూలంగా పారద్రోలు. ఈ దాసుడు నిన్ను దీనంగా అర్థిస్తున్నాడు.

**53** **పరిసాచా సంగ హో ఊన**
**లోహాచే తే లోహపణ**
**జరీ న హోయ గురువరా హరణ**
**తరీ హీనత్వ పరిసాసీ**

ఓ గురువరా పరుశవేది తాకిన తరువాత కూడా ఇనుముగానే ఉండిపోతే అది పరుశవేది లోపమే కదా!

**54** **మాలా పాపీ లేవూ నకా**
**ఆపణ హీనత్వ ఘే ఊ నకా**
**ఆపన పరీస మీ లోహ దేఖా**
**మార్ఘీ చాడ ఆపణాతే**

పరుశవేది అయిన నిన్ను ఆశ్రయించిన తరువాత నేను పవిత్రుడను కాకపోతే, ఆ నింద మీపైన ఆపాదించబడకూడదు.

**55** **బాలిక అపరాధ సదైవ కరితే**
**పరీన మాతా రాగావతే**
**హే ఆణూన ధ్యానాతే**
**కృపాప్రసాద కరవా**

ఓ సాయి తల్లీ! నీ పిల్లలు తప్పులు చేస్తూ ఉంటారు. కానీ తల్లి ఎప్పుడూ కోపించదు కదా! నాకు నీ కృప అనే ప్రసాదాన్ని కరుణించు.

**56** **హే సాయినాథ సద్గురు**
**తూచ మాఝా కల్పతరు**
**భవాబ్ధీచే భవ్య తారూ**
**తూచ అససీ నిశ్చయే**

ఓ సద్గురు సాయినాథా! మీరు నా కల్పవృక్షము. ఈ భవసాగరాన్ని దాటించే నావ మీరు. ఇది నిశ్చయము.





**57** **తూ కామధేనూ చింతామణీ**
**తూ జ్ఞాన– నభీచా వాసరమణీ**
**తూ సద్గుణాంచీ భవ్య ఖాణీ**
**అథవా సాపోన స్వర్గీచా**

ఓ సాయీ! నీవే కామధేనువు, చింతామణి, నీవే జ్ఞానాకాశంలో ప్రకాశించే భాస్కరుడవు. నీవు సద్గుణాల గని. స్వర్గానికి నిత్యనవంటివాడవు నీవే.

**58** **హే పుణ్యవంతా పరమపావనా**
**హే శాంతమూర్తి ఆనందఘనా**
**హే చిత్స్వరూపా పరిపూర్ణ**
**హే భేదరహితా జ్ఞానసింధో**

ఓ పుణ్య పురుషా, పరమ పావనా ఓ శాంత స్వరూపి. ఆనంద నిలయా, ఓ చైతన్య రూపా, పరిపూర్ణావతార ఓ బేధ రహిత, జ్ఞాన సింధూ నీకు వందనం.

**59** **హే విజ్ఞానమూర్తి నరోత్తమా**
**హే క్షమా శాంతీచ్యా నివాసధామా**
**హే భక్త జనాన్యా విశ్రామా**
**ప్రసీద ప్రసీద మజప్రతీ**

ఓ విజ్ఞానమూర్తీ, పురుషోత్తమా, ఓ క్షమా శాంతి నివాసధామా! భక్త జనుల విశ్రామ ధామా! మాపై నీ కృప అనుగ్రహించు.

## విశిష్టావతారుడు శ్రీ సాయి

**60** **తూచ సద్గురు మచ్ఛిందర**
**తూచ మహాత్మా జాలందర**
**తూ నివృత్తినాథ జ్ఞానేశ్వర**
**కబీర్ శేఖ నాథ తూ**

నీవే మచ్ఛీంద్రుడు, జలంధరుడవు, నివృత్తినాథ, జ్ఞానేశ్వర, కబీరు, షేక్ మహమ్మద్ ఏకనాథులు కూడా నీవే.

**61** **తూచ బోధలా సావతా**
**తూచ రామదాస తత్త్వతా**
**తూచ తుకారామ సాయినాథా**
**తూచ సఖా మాణిక ప్రభు**

మీరే ధామణ్ గాం నివాసి బోధలా, మీరే సావంతమాలి, మీరే రామదాసు, మీరే భక్త తుకారాం, సఖారాం, మాణిక్య ప్రభు.

**62** **యా ఆపుల్యా అవతారాచీ**
**పరీ ఆహే అగమ్య సాచీ**
**ఓళఖ ఆపుల్యా జాతీచీ**
**హూఉఉన దేతా కవణాతే**

ఓ బాబా మీ ఈ అవతార లక్ష్యం అనూహ్యం. మీ కులగోత్రాలు గోప్యంగా ఉంచారు.

**63** **కోణీ ఆపణా మ్హణతీ యవన**
**కోణీ మ్హణతీ బ్రాహ్మణ**
**ఐసీ కృష్ణా సమాన**
**లీలా ఆపణ మాండిలీ**

మీరు హైందవులని కొందరు, మహమ్మదీయులని మరికొందరంటారు. శ్రీకృష్ణుడులా మీరు లీలలు ప్రదర్శిస్తూనే ఉన్నారు.

**64** **శ్రీకృష్ణాస పాహూన**
**నానా ప్రకారే వదలే జన**
**కోణీ మ్హాణాలే యదుభూషణ**
**కోణీ మ్హాణాలే గురాఖీ**

శ్రీకృష్ణుని గూడా పలు విధాలుగా యదుకుల భూషణుడని, గోవుల కాపరి అని పిలిచారు.





**65** **యశోదా మ్హణే సుకుమార భాళ**
**కంస మ్హణే మహాకాళ**
**ఉద్ధవ మ్హణే ప్రేమళ**
**అర్జున మ్హాణే జ్ఞానజేఠీ**

యశోదకు శ్రీకృష్ణుడు సుకుమార బాలుడు. కంసునికి కాలయముడు. ఉద్ధవునికి ఆప్తమిత్రుడు. అర్జునుడికి పూర్ణజ్ఞాని.

**66** **తైసే గురువరా ఆపణాంసీ**
**జే జ్యాచ్యా మనాసీ**
**యోగ్య వాటేల నిశ్చయేసీ**
**తే తే తుమ్హా మ్హణతసే**

అట్లే ఓ గురువరా! ప్రజలు వారి వారి భావాల్ని బట్టి యోగ్యంగా మిమ్ములను భావిస్తారు.

**67** **మశీద అపులే వసతిస్థాన**
**వింధావాచూన అసతీకాన**
**ఫాత్యాచ్యా తహా పాహూన**
**యువన్ మ్హణనే భాగ తుమ్హా**

మీ నివాసం మసీదు. మీ చెవులకు కుట్లు గలవు. నైవేద్యము సమర్పించేటప్పుడు ఫాతీయా చెప్పటం వలన మిమ్ములను యవనులన్నారు.

**68** **తైసీ అగ్నీచీ ఉపాసనా**
**పాహూని ఆపులీ దయాఘనా**
**నిశ్చయ హోత ఆముచ్యా మనా**
**కీ ఆపణ్ హిందూ మ్హణూనీ**

ఓ దయా స్వరూపా! మీ అగ్ని తత్వ ఉపాసన చూసి మీరు హిందువులని నిశ్చయించడం సహజమే కదా!

69 పరీ భేద హే వ్యావహారిక
యాతే చాహతీల తార్కిక
శ్రీ జిజ్ఞాసూ భావిక
త్యా న వాటే మహత్వ యాచే

మీ వ్యవహారిక భేదాలతో తార్కికులు శుష్క వివాదాలతో మునిగి తేలుతారు. నిజమైన జిజ్ఞాసులు ఈ మాయాజాలంలో చిక్కుకోరు.

70 ఆపులీ ఆహే బ్రహ్మస్థితీ
జాత గోత నా ఆపణాప్రతీ
ఆపణ అవఘ్యాంచే గురుమూర్తీ
ఆహే ఆద్యకారణ

ఓ గురురాయా! మీది సిసలైన పరబ్రహ్మ స్థితి. జాతి మత రహితులు. ఈ సృష్టికి ఆధారభూతులు.

71 యవన – హిందూంచే బిపట ఆలే
మ్హణూన తదైక్య కరణ్యా భలే
మశీద అగ్నిలా స్వీకారిలే
లీలా భక్తాస దావావయా

మీరు హిందూ–ముస్లిముల స్పర్థలను మాపి సర్వ మానవ ఐక్యత పెంపొందించడానికి మసీదులో నిరంతర అగ్ని ఆరాధన చేపట్టారు. అది మీ లీలా విశేషమే!

72 ఆపణ జాత గోతాతీత
స్వద్వస్తు జీ కా సత్
తీచ తమ్హీ సాక్షాత్
తర్కాతీత సాచకీ

మీరు ఊహల కందని అవతారమూర్తి. కుల గోత్రాలకు అతీతులు. తర్కాలకి అంతుచిక్కని సద్ వస్తువు మీరే!





73 తర్క వితర్కాంచే ఘోడే
చాలలే కితీ ఆపణావుఢే
తేథే మార్ఝే బాపుడే
శబ్ద టీకతీల కోఠూనీ

తర్కవితర్కలనే గుర్రపు స్వారీ ఊహాతీతమైన మీ దరి చేరగలదా? మీ తత్వాన్ని స్తుతించడం వాక్కులతో సాధ్యమా?

## ప్రశంస

74 పరీ పాహునీ తుమ్హాలా
మౌనం న యే ధరితా మలా
కా కీ శబ్ద హేచ స్తుతీలా
సాహిత్య ఆహేత వ్యవహారీ

ఓ సాయినాథా! మీ దివ్య సన్నిధిలో మౌనం అసంభవం. మిమ్ము స్తుతించడానికి వ్యవహారిక పలుకులే సాధనాలు.

75 మ్హణూన శబ్దే కరూన
జే జే హో ఈల వర్ణన
తే తే సర్వదా కరీన
ఆపుల్యా కృపా ప్రసాదే

అందువలన మిమ్మల్ని స్తుతించే ఈ పదజాలమే పవిత్ర స్తుతియై చిరస్థాయిగా నిలిచే ప్రసాదాన్ని కృపతో అనుగ్రహించగలవు.

76 సంతాంచీ యోగ్యతా భలీ
దేవా హూన ఆగళీ
అజాదుజాస నాహీ ముళీ
స్థానం జవళ సాధూన్యా

సత్పురుషుల ఘనత దేవతల కన్నా శ్రేష్ఠం. మీరు ఆశ్రితులను తారతమ్యం చూపక ఆదరించే కరుణా స్వరూపులు.

77 హిరణ్య కశ్యపు - రావణాలా
దేవద్వేషే మృత్యు ఆలా
తైసా ఏకహీ నాహే ఘడలా
ప్రకార సంత హస్తానే

భగవద్వేషము వలన హిరణ్యకశ్యపుడు రావణుడు సంహరింపబడ్డారు. ఆ విధంగా సత్పురుషుల వల్ల వధింపబడిన వారు లేరు.

78 గోపీ చందే ఉకీరడ్యాసీ
గాడిలే జాలంధరాసీ
పరిత్యా మహాత్మాసీ
నాహీ వాటలా విషాద

గోపీచందు, జాలంధర మునీశ్వరుని పేడ కుప్పలో పూడ్చి పెట్టినప్పుడు ఆ మహాత్ముడు అట్టి దుష్కార్యానికి కలత చెందలేదు.

79 ఉలట్ రాజాచా ఉద్ధార కేలా
చిరంజీవ కరూని సోడిలా
ఐసా సంతాంచ్యా యోగ్యతేలా
వర్ణన్ కరావే కోఠవరీ

అటువంటి రాజును ఉద్ధరించి చిరంజీవత్వమును ప్రసాదించారు. ఇటువంటి సాదు సత్పురుషుల ఔన్నత్యం ఎవరు వర్ణించ గలరు?

80 సంత సూర్యనారాయణ
కృపా త్యాంచీ ప్రకాశపూర్ణ
సంత సుఖద రోహిణీ రమణ
కౌముదీ తీ తత్కృపా

సాధుసంతులు సూర్యనారాయణ వంటివారు. వారి కృప జ్ఞాన ప్రకాశం. వారి దయ చల్లని సుఖాన్నిచ్చే వెన్నెల వెలుగు.





81 సంత కస్తూరీ సోజ్జ్వళ
కృపా త్యాంచీ పరిమళ
సంత ఇక్షు రసాళ
రసన వ్హాళీ తత్కృపా

సత్పురుషుల కృప పరిమళ కస్తూరి వలే ఆహ్లాదము. వారి కృప చెరుకు రసం వలె మధురం.

82 సంత సుష్ట దుష్టాం ప్రతీ
సమసమాన నిశ్చితీ
ఉలట పాప్యావరీ ప్రీతి
అలోట్ త్యాంచీ వసతసే

సంతులు దుష్టులయందు, సన్మార్గులయందు సమాన దృష్టి కలిగి ఉంటారు. అంతే కాదు పాపాత్ముల పట్ల వారి ప్రీతి అధికం. అది వారి సహజ గుణం.

## పాప ప్రక్షాళన

83 గోదావరి జలాత
మళకట తేచ ధువాయా యేత
నిర్మళ తే సందుకీత
రాసే లాంబ్ గోదేపాసునీ

గోదావరి జలం లో శుభ్రపరచటానికి మలిన వస్త్రాలే వస్తాయి. నిర్మలమైన వస్త్రాలు గోదావరి కి దూరంగా పెట్టెలోనే ఉంటాయి.

84 జే సుందకీ మధ్య బసలే
తేహీ వస్త్ర ఏకదా ఆలే
హోతే ధువావయా లాగీ భలే
గోదావరిచే పాత్రాత

ఆ పెట్టెలో ఉన్న శుభ్రమైన వస్త్రాలు ఒక నాటి మురికివే. అవి కూడా గోదావరిలో శుభ్రపడి వెళ్ళినవే కదా!

85 ఏథే సందుక వైకుంఠ
గోదా తుమ్హీ నిష్ఠా ఘాట
జీవాత్మే హేచ పట
షడ్వికార మళ త్యాంచా

ఆ పెట్టె వైకుంఠం, మీరు పవిత్ర గోదావరి. మీ యందు విశ్వాసమే స్నానఘట్టాలు. జీవాత్మలే వస్త్రాలు. వాటి మాలిన్యం అరిషడ్వర్గాలు.

86. తుమచ్యా పదాంచే దర్శన
హేచ ఆహే గోదా స్నాన
అవఘ్యా మళాతే ఘాలవూన
పావన కరణే సమర్థా

మీ పాద దర్శనమే గోదావరి స్నానం. మాలోని సకల మాలిన్యాలని తొలగించి పునీతులుగా చేయగల సమర్థులు మీరే!

87 ఆమ్హీజన హే సంసారీ
మళత ఆహో వరచ్యావరీ
మ్హణూన అమ్హీచ అధికారీ
సంత దర్శన ఘేణ్యాస్తవ

మేము సామాన్య మానవులం. ఇహలోక బాంధవ్యాలకు లోబడి, మాలిన్యాలను పొందుతూ ఉంటాము. మీలాంటి సత్పురుషుల దర్శనంతో ఆ మాలిన్యాలు క్షాళనమవుతాయి.

88 గౌతమీ మాజీ విపుల నీర
ఆణీ ధుణే మళకట ఘాటవర
తైసేచ పడల్యా సాచార
త్యాచే హీనత్వ గోదేసీ

గోదావరి లో నీరు పుష్కలంగా ప్రవహిస్తూ వస్త్రాల మురికి పోకపోతే అప్రతిష్ట గోదావరికి కదా!





## సమాశ్రయము

89 తుమ్హీ సఘన శీత తరువర
ఆమ్హీ పాంథస్థ సాచార
తాపత్రయాచా హా ప్రఖర
తాపలాసే చండాంశు

ఓ సాయి సద్గురు! మీరు ఏపుగా పెరిగి చల్లని నీడనిచ్చే మహా వృక్షం. మేము తాపత్రయాలతో తీవ్ర సూర్యాగ్నికి బాధపడుతూ మీ నీడలో సేద తీరాలని ఆరాటపడే బాటసారులం.

90 త్యాచ్యా తాపాపాసూన సదయా
కరా రక్షణ గురురాయా
సత్కృపే చీ శీతల ఛాయా
ఆహే ఆపులీ లోకత్తర

ఓ గురురాయా! మీ కృప యనెడి చల్లనినీడలో ఆ వేడి నుండి మమ్మల్ని రక్షించండి.

91 వృక్షా ఖాలీ బైసూన
జరీ లాగతే వరూన ఊన
తరీత్యా తరు లాగూన
ఛాయా తరు కోణమ్హణే

నీడ కోసం వృక్షం క్రింద కూర్చున్నప్పుడు ఇంకా ఎండ బాధ ఉంటే అది నీడనిచ్చే వృక్షమని ఎవరంటారు?

92 తుమచ్యా కృపేవీణ పాహీ
జగాత బరే హోణే నాహీ
అర్జునాలా శేషశాయీ
సఖాలాధలా ధర్మాస్తవ

ఓ శేషసాయి! శ్రీ కృష్ణుడి వలననే అర్జునుడు ధర్మ మార్గమెరిగి ధన్యుడయ్యాడు. మీ కృప లేకుండా ఎవరికి మేలు జరుగదు.

93 సుగ్రీవ-కృపేనే బిభీషణా
సాధలాసే రామరాణా
సంతా ముళేచే మోఠే పణా
లాధలా శ్రీహరీసీ

సుగ్రీవుని కృపతో విభీషణుడు శ్రీ రామచంద్రుడిని పొందగలిగాడు. శ్రీహరి మహిమలు సత్పురుషుల ద్వారా ప్రకటనమయ్యి విఖ్యాతి పొందగలిగెను.

94 జ్యాచే వర్ణన వేదాంసీ
న హోయ విసా బ్రహ్మాసీ
సగుణ కరవూన భూమీసీ
లాజవిలే సంతానీచ

వేద శాస్త్రాలు వర్ణించలేని నిరాకార నిర్గుణ పరబ్రహ్మను, సత్పురుషులు సగుణ సాకార రూపంలో అవతరింప జేశారు.

95 దామాజినే బనవిలా మహార
వైకుంఠ పతీ రుక్మిణీవర
చోఖోబానే ఉచలణ్యా ఢోర
రాబవిలే త్యా జగదాత్మయా

రుక్మిణివల్లభుడైన వైకుంఠపతి శ్రీకృష్ణుని ధామాజీ అంటరాని వాడిగా మార్చాడు. ఆ జగన్నాథుడే చోఖామేళ కోసం పశువుల కళేబరాలు మోశాడు.

96 సంత మహత్వ జాణూన
పాణీ వాహీ జగజ్జీవన
సంత ఖరచే యజమాన
సచ్చిదానంద ప్రభూచే

సాదు సత్పురుషుల మహిమల నెరిగి శ్రీ హరి సక్కుబాయి ఇంట నీళ్లు మోసాడు. ఆయనపై హక్కును పొందిన భక్తులు సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపుడైన పరమాత్మను శాసించగల శక్తి సంపన్నులు.





97 ఫార భోలణ్ణే నలగే ఆతా
తూచ ఆమ్హా మాతా పితా
హే సద్గురు సాయి నాథ
శిర్డీ గ్రామ నివాసియా

ఓ షిర్డీ నివాస! ఇంక మాటలెందుకు? నీవే మా తల్లి,తండ్రి.

## యోగేశ్వరుడు

98 బాబా తుంచ్యా లీలేచా
కోణా న లగే పాడ సాచా
తేథే మాఝీ ఆర్ష వాచా
టీకేల సాంగ కోఠూన

బాబా! మీ లీలలు నిజముగా ఎవ్వరు గ్రహింపలేరు. పామరుడైన నేను నా వాక్కుకు అందని నీ లీలను ఏ విధంగా వర్ణించగలను.

99 జడ-జీవాంచ్యా ఉద్ధారార్థ
ఆపణ ఆలా శిర్డీత
పాణీ ఓతూనా పంత్యాత
దివే తుమ్హీ జాళిలే

బాబా జడ జీవులను ఉద్ధరించటానికి మీరు షిరిడీ వచ్చారు. ప్రమిదలలో నీటితో దీపాలు వెలిగించి జనుల అజ్ఞానాంధ కారాన్ని పారద్రోలారు.

100 సవా హాత లాకడాచీ
ఫళీ మంచక కరూన సాచీ
ఆపుళ్యా యోగ సామర్థ్యాంచీ
శక్తి దావిలీ భక్తజనా

మూరెడు వెడల్పున్న చెక్కబల్లను ఎత్తుగా వ్రేలాడదీసి దానిపై నిద్రించి మీ అసమానమైన యోగశక్తిని తెలియజేశారు. భక్త జనులను ఆశ్చర్యానికి గురిచేశారు.

## ఆశ్రితవత్సలుడు

101 వాం ఝుపణా కైకాంచ
తుమ్హీ కేలాత హరణ సాచా
కిత్యే కాంచ్యా రోగాంచా
బీమోడ కేలాత ఊదీసే

మీ ఊది ప్రభావంతో ఎందరో సంతానవంతులయ్యారు. మీరు విభూతిని ప్రసాదించి అనేకుల రోగాలు నయం చేశారు.

102 వారణ్యా ఐహిక సంకటే
తుమ్హాన కాహీ అశక్య వాటే
పిబిలికేచే కోఠూన్ మోఠే
ఓఝే మానీ గజపతీ

మా ఐహిక సంకటములను తొలగించడం మీకు అసాధ్యం కాదు. ఏనుగుకు చీమ బరువా?

103 అసో ఆతా గురురాయా
దీనావరీ కరా దయా
మీ తుంచా లాగలో పాయా
మాగే న లాటా మజలాగీ

గురుదేవా! దాసులపై దయ చూపండి. మీ పాదాంకితుడైన నన్ను అలక్ష్యం చేయకండి!

104 తుమ్హీ మహారాజ రాజేశ్వర
తుమ్హీ కుబేరాంచే కుబేర
తుమ్హీ వైద్యాంచే వైద్య నిర్ధార
తుమ్హావిణ నా శ్రేష్ఠ కోణీ

ప్రభూ! నీవు రాజాధిరాజువి. మీరు కుబేరులకు కుబేరుడు. మీరు వైద్యులకు వైద్యులు. ఈ జగతిలో మీ కంటే శ్రేష్ఠులెవరు లేరు.



"సాయినాథ స్తవన మంజరి"

## శ్రీ సాయినాథ పూజ

105 ఆవాంతరాచే పూజేస
సాహిత్య ఆహే విశేష
పరీ పూజావయా తుమ్హాంస
జగీ పదార్థ న రాహిలా

ఇతర దేవతల పూజలకు ఎన్నో పూజా విధానాలు, ద్రవ్యాలున్నాయి. కానీ ఈ జగత్తులో మీ పూజకు విశిష్టమైన వస్తువే లేదు.

106 పహా సూర్యాచియా ఘరీ
సణ దీపవాళీ ఆలీఖరీ
పరీ తీ త్యానే సాజిరీ
కరావీ కోణత్యా ద్రవ్యే

సూర్య భగవానుడు తన ఇంటిలో దీపావళి పండుగను ఏ కాంతి ద్రవ్యాలతో జరుపుకుంటాడు.?

107 సాగరాచీ శంవావ్యా
తహాన జల నా మహీ ఠాయా
వన్హీలాగే శేకావయా
అగ్నీ కోఠూన ద్యావా తరీ

సాగరుడికి దప్పిక వేస్తే దాహం తీర్చగల నీరు ఈ భూతలంలో లభిస్తుందా? అగ్నిదేవునికి చలి వేస్తే అగ్నిని రగిల్చటానికి నిప్పు ఎక్కడ నుంచి తేగలము?

108 జేజే పదార్థ పూజేచే
తేతే తుంచ్యా ఆత్మాచే
అంశ ఆధీచ అసతీ సాచే
శ్రీ సమర్థ గురురాయ

శ్రీ సాయిసమర్థ గురూ! మిమ్మల్ని పూజించే సామాగ్రి మీ అంశలోనే నిండి వున్నది. అవి మొదటినుంచి మీలోని భాగమే.

109 హే తత్వ దృష్టీచే బోలణే
పరీ న తైశీ ఝూలీ మనే
బోలలో అనుభవావిణే
శబ్ద జాలా నిరర్థక

ఓ సాయి నేను ఏదో తత్త్వదృష్టితో చెప్పటమే కానీ నా మనస్సుకు అంతటి దివ్యానుభూతి కలుగలేదు. అనుభవ జ్ఞానం లేకుండా నేను పలికిన మాటలు నిరర్థకమే కదా!

110 వ్యావహారిక పూజన జరీ
తుమచే కరూ మీ సాంగా తరీ
తే కరాయ నాహీ పదరీ
సామర్థ్య మాఝ్యా గురురాయా

ఓ గురుదేవా సాయీ! మీతో సన్నిహిత్యాన్ని పెంచుకోవాలని నేను వ్యవహారిక రీతిలో మీపూజ చేస్తున్నాను. యదార్థానికి ఆ సామర్థ్యంకూడా లేదని తెలిసినవాడిని.

111 బహుతేక కరూన కల్పనా
కరితో తుంచ్యా పూజనా
తేచ పూజన దయాఘనా
మాన్య కరా యా దాసాచే

అనేక రూపకల్పనలతో మీ పూజ చేస్తాను. దయామయా! ఈ దాసుని పూజలను స్వీకరించండి.

112 ఆతా ప్రేమాశ్రుకరూన
తుంచే ప్రక్షాళితో చరణ
సద్భక్తీచే చందన
ఉగాళూన లావితో

ప్రేమాశ్రువులతో మీ పాదాలను ప్రక్షాళనం చేసి సద్భక్తి అనే చందనం మీకు అర్పించెదను.





113 కఫనీ శబ్దాలంకారాచీ
ఘాలితో హీ తుమ్హా సాచీ
ప్రేమభావ యా సుమనాచీ
మాళా గళ్యాత ఘాలితో

శబ్దాలంకారాలతో కఫనీని సమర్పిస్తాను. ప్రేమ భావాలనే సుమాలను మీ కంఠానికి అలంకరిస్తాను.

114 ధూప కుత్సిత్ పణాచా
తుమ్హా పుఢే జాళితో సాచా
జరీతో వాయీట ద్రవ్యాచా
పరీ న సుటేల ఘాణ్ త్యాసీ

నా దుర్గుణాలను, పాపకర్మలను దహించి మీకు ధూపంగా సమర్పిస్తున్నాను. అది మలినమైనవే అయినా మీ సమక్షంలో దుర్గంధం రావటం లేదు.

115 సద్గురు విణ ఇతరత్ర
జేజే ధూప జాళితాత
త్యా ధూప ద్రవ్యాచా తేథ
ఐసా ప్రకార హోతసే

సద్గురు సన్నిధిలో కాక ఇంకా ఎక్కడ కాల్చినా, ఆయా ద్రవ్యాల సహజ వాసనలే వెలువడుతాయి.

116 ధూప ద్రవ్యాస అగ్నీచా
స్పర్శ హోతా క్షణీ సాచా
సువాస సద్గుణ తదంగీచా
జాత త్యాలా సోడూన

ధూపద్రవ్యాలు అగ్నిని తాకగానే వాటి సహజ పరిమళం వెలువడుతాయి.

117 తుమచ్యా పుడే ఉలటే హోతే
ఘాణ తేవఢీ అగ్నీత జళతే
సద్గుణ ఉరతీ పాహణ్యాతే
అక్షయాచే జగాస

మీ వద్ద వ్యతిరేకంగా జరుగుతుంది. మాలిన్యాలు అగ్నిలో ఆహుతియై పరిసర ప్రాంతమంతా సుగంధ పరిమళం అక్షయంగా వ్యాపించి ఉంటుంది.

118 మనీచే గళాల్యా కుత్సితపణ
మలరహిత హో ఈల మన
గంగేచే గేల్యా గఢూళపణ
మగతీ పవిత్ర సహజచి

గంగాజలంలోని మలినాలు పోగానే నిర్మలమైన నీరు తన పూర్వపు పవిత్రతను సంతరించుకుంది. మనస్సులోని కుత్సిత గుణాలు దగ్ధమై నశించగానే ఆత్మ పవిత్ర మవుతుంది.

119 దీప మాయా మోహాచా
పాజళితో మీ హాసాచా
తేణే వైరాగ్య ప్రభేచా
హోవో గురువరా లాభ మసీ

గురుదేవా! మాయా మోహాలనే దీపాలను మీ ముందు వెలిగిస్తున్నాను. దానివలన వైరాగ్యప్రభలను లాభముగా పొందునట్లు అనుగ్రహించవలెను.

120 శుద్ధ నిష్ఠేచే సింహాసన
దేతో బైసావయా కారణం
త్యాచే కరూనియా గ్రహణ
భక్తి నైవేద్య స్వీకారా

శుద్ధమైన శ్రద్ధ అనే సింహాసనాన్ని సమర్పిస్తున్నాను. దానిపై విరాజమానులై భక్తి నైవేద్యాన్ని స్వీకరించండి.





121 భక్తి నైవేద్య తుమ్హీ ఖాణే
తద్రస మాలా పాజణే
కాకీ మీ తుంచే తాన్హే
పయావరీ హక్క మాఝా

ఈ భక్తి నైవేద్యాన్ని మీరు స్వీకరించి అందలి సారాన్ని తిరిగి నాకు ప్రసాదించండి. మీ బిడ్డను కనుక మీ బోధామృతరసాన్ని పానం చేసే అధికారము నాకు వున్నది.

122 మన మాఝే దక్షణా
తీ మయా అర్పితో ఆపణా
జేణే నురేల కర్తేపణా
కశాచాహీ మజకడే

నా మనసే మీకు దక్షిణగా సమర్పిస్తున్నాను. దానిని దయతో స్వీకరించి నన్ను కర్త్ర భావము నుండి తొలగించండి.

123 అంతా ప్రార్థన పూర్వక మాత్ర
ఘాలితో మీ దండవత
తే మాన్య హో వో ఆపణా<ప్రత్
పుణ్య శ్లోకా సాయీనాథా

పుణ్యశ్లోకా! సాయినాథా! వినమ్రమైన అనన్య భక్తితో చేసే నా సాష్టాంగ నమస్కారములు స్వీకరించు.

## ప్రార్థనాష్టకము

124 శాంతచిత్త మహా ప్రజ్ఞా
సాయినాథా దయాఘనా
దయాసింధో సత్స్వరూప
మాయాతమ వినాశనా

శాంత చిత్త మహాప్రజ్ఞా, దయాఘనా, దయాసింధూ! సత్యరూపా, సాయినాథా మాయ అనే మోహాంధకారాన్ని రూపులేక నాశనము చేయువాడా!

125 జాతగోత్రాతీతా సిద్ధా
అచింత్యా కరుణాలయా
పాహిమాం పాహిమాం నాథా
శిర్డీ గ్రామ నివాసియా

ఓ సిద్ధపురుషా! జాతి మత గోత్రాలకు అతీతమైనవాడా! ఊహాతీత కరుణాలయా షిరిడి గ్రామ నివాసీ నన్ను రక్షించు రక్షించు.

126 శ్రీజ్ఞానార్క జ్ఞానదాత్యా
సర్వమంగళ కారకా
భక్తిచిత్త మరాళే హే
శరణగత రక్షకా

జ్ఞానభాస్కరా! జ్ఞానదాతా! సర్వమంగళ కారకా! భక్త హృదయ విహారా! శరణన్న నన్ను రక్షించు.

127 సృష్టికర్తా విరించీ తూ
పాతా తూ ఇందిరాపతీ
జగత్రయా లయా నేతా
రుద్రతో తూచ నిశ్చితీ

సృష్టికర్తవగు బ్రహ్మదేవుడవు నీవు. నీవు పాలనకర్త విష్ణువు. ముల్లోకాలకు లయకారకుడైన రుద్రుడు కూడా నీవే.

128 తుచవీణీ రితా కోఠే
ఠావ నా యా మహీవరీ
సర్వజ్ఞ తూ సాయినాథా
సర్వాంచ్యా హృదయాంతరీ

ఓ సాయినాథా! ఈ సృష్టిలో నీవు లేని చోటు ఎక్కడైనా ఉన్నదా? సకల జీవ హృదయాంతరాళ నివాసియైన నీకు మా ప్రణామములు.





129 క్షమా సర్వాపరాధాంచీ
కరావీ హేచి మాగణే
అభక్తి సంశయాచ్యా త్యా
లాటా శీఘ్ర నివారణే

ఓ సాయిసద్గురు! నా అపరాధాలన్నింటిని క్షమించి భక్తి హీనుడైన నా సంశయాలను శీఘ్రమే నివారించు.

130 తూ ధేనూ వత్స మీ తాన్హే
తూ ఇందు చంద్రకాంత మీ
స్వర్నదీరూప త్వత్పాదా
ఆదరే దాస హా నమీ

నీవు ధేనువు. నేను లేగదూడను. నీవు చంద్రుడవు, నేను చంద్రకాంత మణిని. గంగానది రూపమైన నీ పవిత్ర పాదాలకు సాదరంగా నమస్కరిస్తున్నాను.

131 ఠేవ ఆతా శిరీ మాఝ్యా
కృపేచా కరపంజర
శోక చింత నివారావీ
గణూ హా తవ కింకర

ఓ సాయీ! నీ దాసుడైన ఈ దాసగణుని చింతలను, దుఃఖాన్ని, నా శిరస్సుపై నీ చల్లని హస్తాన్ని ఉంచి నివారించండి.

## శరణాగతి ప్రార్థన

132 యా ప్రార్థనాష్టకే కరూన
మీ కరితో సాష్టాంగ నమన
పాప తాప ఆణిదైన్య
మాఝే నివారా లవలాహీ

ఈ ప్రార్థనాష్టకంతో మీకు సాష్టాంగ నమస్కారము చేస్తున్నాను. నా పాప పాప దైన్యాలను పూర్తిగా హరించి నన్ను కాపాడండి.

## పునః స్తోత్రం

133 తూ గాయ మీ వాసరూ
తూ మాయ మీ లేకరూ
మాఝూ విషయా నకో ధరూ
కఠోరతా మానసీ

మీరు గోమాత. నేను నీ దూడను. మీరు మా తల్లి. నేను మీ బిడ్డను. ఈ పసివాడి పై కాఠిన్యం చూపకండి.

134 తూ మలయగిరీ చందన
మీ కాటేరి ఝుడుప జాణ
తూ పవిత్ర గోదా జీవన
మీ మహా పాతకీ

నీవు మలయగిరి యందలి శ్రీచందన వృక్షం. నేను ముళ్ళపొదను. నీవు జీవనదియైన పవిత్ర గోదావరి. నేను మహాపాతకుణ్ణి.

135 తుఝే దర్శన హోవోనియా
దుర్బుద్ధి ఘాణ మాఝే తాయా
రాహిల్యా తైశీచ గురురాయా
చందన తుజలా కోణ మ్హణే

ఓ గురురాజా! మీ దర్శనమయ్యాక నా మనో మాలిన్యాలు, దుర్బుద్ధులు నశించకున్నచో మిమ్మల్ని చందనమని ఎవరంటారు?

136 కస్తూరీ చ్యా సహవాసే
మృత్తికా మోల పావతసే
పుష్పా సంగే ఘుడతసే
వాస సూత్రా మస్తకీ

కస్తూరి సహవాసంతో మట్టి కూడా సుగంధ భరితమవుతుంది. పువ్వుల సాంగత్యంతో దారం శిరస్సుపైకి ఎక్కి విశిష్టతను సంతరించుకుటుంది.





137 థోరాంచీ తీ హీచ రీతీ
తే త్యా గోష్టీ గ్రహణ కరితీ
త్యా త్యా వస్తు పాపవితీ
తే మహత్పదా కారణే

మహాత్ములచే స్వీకరించబడిన సామాన్య వస్తువులు కూడా ఉన్నత స్థితిని పొందుతుంది.

138 భస్మ కౌపీన నందీచా
శివే కేలా సంగ్రహ సాచా
మ్హణూన త్యా వస్తూంచా
గౌరవ హోత చహూకడే

నిజానికి భస్మం, కౌపీనం, నంది శివుని సాంగత్యం వలన వాటికి గౌరవం లభిస్తుంది.

139 గోపరంజనా సాఠీ
బృందావనీ యమునా తటీ
కాలా ఖేలా జగ జేఠీ
తోహీ మాన్య ఝూలా బుధా

శ్రీకృష్ణుడు గోపికలను రంజింపజేయడానికి బృందావనంలో యమునా తీరంలో ఉట్లు కొట్టి రాసక్రీడ సలిపాడు. అందుకే పండితులు గౌరవించారు.

140 తైసా మీ తో దురాచారీ
పరీ ఆహే తుమచ్యా పదరీ
మ్హణూన విచార అంతరీ
యాచా కరా హో గురురాయా

ఓ గురుదేవా నేను దురాచారాని. నా ఈ లోపాన్ని మన్నించి, సర్వదా మీ పాద సన్నిధిని ప్రసాదించమని వేడుకుంటున్నాను.

141 ఐహిక వా పరమార్థిక
జ్యా జ్యా వస్తూన మానీల సుఖ
మార్ఘి మనసే ని:శంక
త్యా త్యా పురవణే గురురాయా

ఓ గురురాయా! నాకు సుఖమనిపించే ఐహిక, పారమార్థిక వస్తువులను మీరు నిస్సంశయంగా నాకు అనుగ్రహిస్తారని తెలుసు.

142 అపుల్యా కృపేనే ఐసే కరా
మనాలాగీ ఆవరా
గోడ కేల్యా సాగరా
క్షారోదక పణాచీ నసే భీతి

నా అచంచల మనస్సుకు నిశ్చలత అనుగ్రహించు. సముద్రపు నీరు తియ్యగా మారితే ఉప్పు నీటి భయం ఉండదు కదా!

143 సాగరా గోడ కరణ్యా చీ
శక్తి ఆపణా మధ్యే సాచీ
మ్హణూన దాసగణూచీ
యాచనా హీ పురీ కరా

ఓ సాయీ! సాగరంలోని జలాన్ని మధురంగా మార్చగల అపార శక్తి మీకు ఉన్నది. అందువలన ఈ దాసగణుని కోరికను మన్నించు.

144 కమీపణా జో జో మాఝూ
తో తో అవఘూ తుఝూ
సిద్ధాంచ తూ ఆహేస రాజా
కమీపణా నా బరవా తుజసీ

నాలోని లోపాలన్నీ స్వీకరించమని మిమ్మల్ని వేడుకుంటున్నాను. సిద్ధులలో అగ్రగణ్యులైన మిమ్ము నా దోషాలు ఎన్నటికి అంటవు.





145 ఆతౌ కశాస్తవ బోలూ ఫార
తూచ మాఝూ ఆధార
శిశు మాతేచ్యా కడేవర
అస్యల్యా నిర్భయ సహజచి

బాబా! ఇన్ని మాటలెందులకు? తల్లి ఒడిలో ఉన్న పసిబిడ్డ నిర్భయంగా ఉండటం సహజం కదా!

## ఫలశ్రుతి

146 అసో యా స్తోత్రాసీ
జేజే వాచతీల ప్రేమేసీ
త్యాంచ్యా త్యాంచ్యా కామనేసీ
తుమ్హీ పురవా మహారాజా

ఓ సాయి మహారాజా! ఎవరైతే ఈ శ్లోకాన్ని ప్రేమతో పఠిస్తారో వారి వారి కోరికలను నెరవేరాలా అనుగ్రహించు.

147 యా స్తోత్రస ఆపులా వర
హోచి అసో నిరంతర
పఠన కర్త్యాంచ త్రితాప దూర
వ్హావే ఏక సంవత్సరీ

ఈ స్తవన మంజరిని నిరంతరంగా పఠించు వారి త్రివిధ తాపాలు ఒక్క సంవత్సరంలో తీరిపోవాలి.

148 శుచిర్భూత హోఊన
నిత్య సోత్ర కరావే పఠణ
శుద్ధ భావ ఠేవూన
ఆపుల్యా మానసీ

శుచిర్భూతులైన పరిశుద్ధ మనస్సుతో నిత్యము ఈ స్తవనమంజరి స్తోత్రం పారాయణ చేయుదురు గాక!

**149** **హే అశక్య అసలే జరీ**
**తరీ ప్రత్యేక గురువారీ**
**సద్గురుమూర్తి అంతరీ**
**ఆణూన పాఠ కరవా**

ఇది వీలు కుదరని వారు ప్రతి గురువారం సాయినాధ మూర్తిని మనస్సులో ప్రతిష్టించి దీనిని పఠించాలి.

**150** **తేహీ అశక్య అసల్యాస**
**ప్రత్యే ఏకాదశీన**
**వాచణే యా స్తోత్రాస**
**కౌతుక త్యాంచే పహావయా**

ఇది కూడా వీలు కాకపోతే ప్రతి ఏకాదశి తిథి యందు ఈ స్తోత్రాన్ని పఠించి అద్భుతమైన ఫలితాన్ని పొందగలరు.

**151** **స్తోత్ర పాఠకాం ఉత్తమ గతీ**
**అంతిమ దేఈల గురుమూర్తీ**
**ఐహిక వాసనా సత్వరగతీ**
**త్యాంచీ పురవూన శ్రోతేహో**

ఓ పాఠకులారా! ఈ స్తవన మంజరి స్తోత్రాన్ని పఠించే వారిపై సాయి భగవానుని కృప వర్షించి వారికి ఉత్తమగతి తప్పక లభిస్తుంది.

**152** **యా స్తోత్రాచ్యా పారాయణే**
**మందబుద్ధి హోతీల శహాణే**
**కోణా ఆయుష్య అసల్యా ఉణే**
**తో పఠణే హోయ శతాయు**

దీనిని తరచూ పఠించు మంద బుద్ధుల బుద్ధి వికసిస్తుంది. అల్పాయుష్కులు శతాయుష్కులవుతారు.



“సాయినాథ స్తవన మంజరి”

**153** **ధనహీనతా అసల్యా పదరీ**
**కుబేర మే ఊన రాబేల ఘరీ**
**హే స్తోత్ర వాచల్యావరీ**
**సత్య సత్య త్రివాచా**

ఈ స్తోత్రాన్ని పఠించే ధనహీనుల గృహంలో కుబేరుడు నివసిస్తాడు. ఇది ముమ్మాటికీ... సత్యం. సత్యం

**154** **సంతతిహీనా సంతాన**
**హో ఈల స్తోత్ర కేల్యా పఠణ**
**స్తోత్ర పాఠకాచే సంపూర్ణ**
**రోగ జాతీల దిగంతరా**

ఈ స్తోత్ర పారాయణ వలన సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. రోగులు పూర్ణ ఆరోగ్యవంతులౌతారు.

**155** **భయచింతా నివేల**
**మాన మాన్యతా వాఢేల**
**అవినాశ బ్రహ్మ కళేల**
**నిత్య స్తోత్రాచ్యా పారాయణే**

నిత్యం ఈ స్తోత్రాన్ని పారాయణ చేస్తే భయము, చింత తొలగి గౌరవ మర్యాదలు పొందుతారు. అవినాశనమైన పరబ్రహ్మను తెలుసుకుంటారు.

**156** **ధరా బుధ హో స్తోత్రవిశీ**
**విశ్వాస ఆపుల్యా మానసీ**
**తర్కవితర్క కుకల్పనేసీ**
**జాగా ముళీ దే ఊ నకా**

ఓ సోదర సాయి భక్తులారా! తర్కవితర్కాలనే సంశయములకు అసలు చోటివ్వకండి. ఈ స్తోత్రంపై పరిపూర్ణ విశ్వాసం కలిగి ఉండెదరుగాక.

157 షిర్డీ క్షేత్రాచీ వారీ కరా
పాయ బాబాంచే చిత్తీ ధరా
జో అనాథాంచా సోయరా
భక్త కామకల్పద్రుమ

షిరిడి క్షేత్ర యాత్రను చేయండి. బాబా పాదాల యందు మనస్సును దృఢంగా లయం చేయాలి. అనాధనాథుడు, భక్తుల కల్పవృక్షమైన సాయిని ఆశ్రయించవలెను.

## స్తోత్ర రచన

158 త్యాచ్యా ప్రేరణే కరూన
హే స్తోత్ర కేలే లేఖన
మజ పామరహాతూన
ఐసీ రచనా హోయ కైసీ

శ్రీ సాయి సద్గురుని ప్రేరణ వలననే నేను ఈ స్తోత్ర రచన చేయగలిగాను. అంతేగాని పామరుడైన నాకు ఇంతటి పవిత్ర స్తోత్ర రచన సాధ్యమా!

159 శకే అఠరాశే చాళీ సాత
భాద్రపద శుద్ధ పక్షాత
తిథీ గణేశ చతుర్థీ సత్య
సోమవారీ ద్వితీయ ప్రహరీ

శక సం 1840 (9-9-1918) భాద్రపద శుద్ధ చతుర్థి వినాయక చవితి సోమవారం మధ్యాహ్నం ఈ స్తోత్రం పూర్తి అయినది.

160 శ్రీసాయీనాథ స్తవన మంజరీ
పూర్ణ ఝూలీ మహేశ్వరీ
పునీత నర్మదిచ్యాతీరీ
శ్రీ అహల్యే సన్నిధ

పావన నర్మదా నదీ తీరాన అహల్యా దేవి సమాధి వద్ద మహేశ్వర క్షేత్రమందు శ్రీ సాయినాథ స్తవన మంజరి రచన సంపూర్ణమయినది.



"సాయినాథ స్తవన మంజరి"

161 మహేశ్వర క్షేత్ర భలే
స్తోత్ర తేథే పూర్ణ ఝూలే
ప్రత్యేక శబ్దాసీ వదవిలే
శ్రీ సాయినాథే శిరూన్ మనీ

మహేశ్వర క్షేత్రం చాలా గొప్పది. ఈ స్తోత్రంలోని ప్రతి పదాన్ని శ్రీసాయినాథుడు నా మనస్సులో ప్రవేశించి స్ఫురింపజేశారు.

## దాసగణు విజ్ఞప్తి

162 లేఖక శిష్య దామోదర
యాస ఝూలా సాచార
దాసగణూ మీ కింకర
అవఘ్యా సంత మహంతాంచా


నా శిష్యుడు దామోదరుడు సాయీశుని శక్తి వల్లనే గ్రంథస్థం చేశాడు. దాసగణు సాధు సత్పురుషులందరికీ సదా సేవకుడై ఉంటాడు.

163 స్వస్తిశ్రీ సాయినాథ స్తవన మంజరీ
తారక హో భవసాగరీ
హేచ వినవీ అత్యాదరీ
దాసగణూ శ్రీ పాండురంగా

ఈ సాయినాథ స్తవన మంజరి భవసాగర తారక సాధనమై శుభములను ఇచ్చుగాక! అని సవినయంగా ఈ దాసగణు శ్రీ పాండురంగని ప్రార్థించుచున్నాడు!

శ్రీహరిహరార్పణమస్తు
శుభం భవతు
పుండలీక వరదా హరివిఠ్ఠల
సీతాకాంతస్మరణ జయ జయ రామ రామ
పార్వతీపతే హరహర మహాదేవ
శ్రీ సద్గురు సాయీనాథ మహారాజ్ కి జై
శ్రీ సద్గురు సాయీనాథార్పణమస్తు
శుభం భవతు


SAFAI





డా॥ ఓరుగంటి ప్రసాద్

శ్రీమతి అనంతలక్ష్మీ సత్యవతి గార్ల

సౌజన్యంతో